

# అక్రమ మట్టి రవాణా జేసిబి, 3 ట్రాక్టర్ లు సీజ్.. ఎసై సృజన

**ప్రజా స్వరం నార్సింగి జూన్ 02**

మండలంలో మట్టి అక్రమ వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్రభుత్వ భూమిలో నుంచి యదేచ్ఛగా మట్టిని తరలిస్తూ అటు ప్రభుత్వ ఖజానా కు గండి కొడుతూ, ఇటు ప్రజా వనరులను నాశనం చేస్తున్నారు. అధికారులు నివారణ చర్యలు చేబడుతున్నా, అడపా దడపా దాడులు చేసి వాహనాలను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నా అక్రమార్కులలో మార్పు మాత్రం రావడం లేదు. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం శంఖాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూమి లో నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం అందిందని, దాని మేరకు ఏ.ఎస్.ఐ మిస్బాహ్ ఉద్దీన్, కానిస్టేబుల్ స్వామి, నాగభూషణం కు పంపి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మట్టిని తవ్వుతున్న జేసీబీ, తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీన పరుచుకున్న వాహనాలను రెవెన్యూ శాఖ వారికి తదుపరి చర్యల నిమిత్తం అప్పగిస్తున్నామని ఎస్ఐ బీమరి సృజన తెలిపారు. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, అక్రమాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బీమరి సృజన హెచ్చరించారు.



# మార్కెట్ కమిటీ కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు...

**తూప్రాన్ జూన్ 2(ప్రజా స్వరం )**

మెదక్ జిల్లా తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జండా ఆవిష్కరణ చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ యంజాల కీర్తన విట్టల్ రెడ్డి చైర్మన్ మాట్లాడుతూ..12 ఏళ్ళ ప్రజల పోరాటమే తెలంగాణ ఏర్పాటు అని యువత కార్మికులు విద్యావంతులు విద్యార్థుల సబ్బండా వర్గాల ఉద్యమం సకలజనుల సమ్మె ఫలితం తెలంగాణ ఆవిర్భావ జరిగింది అని చైర్మన్ కీర్తన రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో నాచారం గుట్ట ఆలయ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త మార్కెట్ వైస్ చైర్మన్ మామిండ్ల కృష్ణ పాలక వర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు




# మండల వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజా స్వరం నార్సింగి జూన్ 02**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా త్రివర్ణ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గ్రేస్ బాయి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ బీమరి సృజన, ఎంపీడీఓ కార్యాలయంలో సూపరిండెంట్ రాజేశ్వర్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. రవి కుమార్, రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్, మేజర్ గ్రామ పంచాయతీ నార్సింగిలో సర్పంచ్ ఆకుల మల్లేశ్ గౌడ్, శేరిపల్లి లో సర్పంచ్ సంతోష గొండస్వామి యాదవ్, ఐకేపీ భవనంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నవనీత, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జెండాను



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక రాష్ట్రాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు......

**మెదక్ జూన్ 02 (ప్రజా స్వరం)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ కోసం మరో ఉద్యమం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, కౌన్సిలర్ గంగమణి, నాయకులు సుప్రభాత రావు, అకిరెడ్డి కృష్ణా రెడ్డి, డాకూరి రాధ, అంకం చంద్రకళ, ఆంజనేయులు గౌడ్, జీవన్ రావు, మాజీ సర్పంచ్లు, మండల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.





# వెల్దుర్తిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- **జాతీయ జెండా ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**

**ప్రజాస్వరం, వెల్దుర్తి :**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏఎస్ఐ సాగర్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ఆదర్శ్, మండల వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ విస్తరణ అధికారి అలీ మజీద్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ విజయలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అండ్ ఇంచార్జి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేష్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, గ్రామపంచాయతీ ఈఓ కృష్ణ, ఉపాధి ఫీల్డ్ మండల అధ్యక్షుడు బోయిన్ రాములు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెల్దుర్తి మండల ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. రాష్ట్రప్రగతి కోసం సమిష్టిగా కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: తహసీల్దార్ విజయలక్ష్మి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని వెల్దుర్తికి నూతనంగా చార్జి తీసుకున్న తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.మండలంలోని ప్రజలు రెవెన్యూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వచ్చినప్పుడు వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం. రైతులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తాం" అని తెలిపారు.మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించేలా చర్యలు చేపడతామని, రైతులు పంటలను విక్రయించడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఉద్యోగి తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# చివరి గింజ వరకు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు

**ప్రజా స్వరం నార్సింగి జూన్ 02**



ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు స్పష్టం చేశారు. మండల పరిధి గ్రామమైన నర్సంపల్లి లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ భాగ్యలక్ష్మి రాజేశ్వర్ గౌడ్, డైరెక్టర్ ఎం.ఏ రఫీక్, కాంగ్రెస్ నాయకులతో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా క్షేత్ర స్థాయి పరిశీలన చేసి, ఏమైనా సమస్యలు ఉంటే పరిశరించే చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, రైతులు అధైర్య పడవద్దని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న లారీల, హమాలీల సమస్య ను లారీ ఓనర్లు, మిల్లర్లతో సమన్వయం చేసుకుని పరిష్కరిస్తున్నామని అన్నారు. మండలంలో మొత్తం 9 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి కొనుగోలు చేస్తున్నామని, అందులో 4 కేంద్రాలలో కొనుగోలు, తరలింపు ప్రక్రియ పూర్తి చేసుకున్నాయని తెలిపారు. మిగతా కేంద్రాలలో దాదాపు కొనుగోలు పూర్తి అయ్యాయని ఒక్కో కేంద్రంలో 3 నుంచి 4 లారీల వడ్ల వరకు మిగిలాయి అని, వాటి కొనుగోలు మరో మూడు నాలుగు రోజులలో పూర్తి చేసి మిల్లులకు ధాన్యం తరలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు ఖలీల్, సంతోష్, సందీప్ పార్టీ జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్, రాజేశ్వర్ గౌడ్, ఐకేపీ ఏపీఎం సృజన కుమార్ రెడ్డి, సీసీ శ్రీనివాస్ గౌడ్, జీ.పీ.ఓ నాగరాజు, నాయకులు ఎల్లం, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

# మెల్లూరు కార్యదర్శిగా నవీన్ రెడ్డి

**ప్రజాస్వరం : వెల్దుర్తి : జూన్ 02**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని మెల్లూరు గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా నవీన్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఆయన చార్జి తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంగారెడ్డి నూతన కార్యదర్శిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధ్యతలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకుపారదర్శకమైన సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.



## తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం లో జండా ఆవిష్కరించిన.. మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజని గౌడ్

**తూప్రాన్ జూన్ 2 (ప్రజా స్వరం)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజని గౌడ్ మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయం యందు జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కొక్కొండ సమతా పాలకవర్గ సభ్యులు, తూప్రాన్ పట్టణ తెలంగాణ ఉద్యమ కారులు, తూప్రాన్ పట్టణ ప్రముకులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగినది.



## తెలంగాణ ఆవిర్బవ వేడుకలలో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థుల....

**తూప్రాన్ జూన్ 2 (ప్రజా స్వరం )**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో మంగళవారం ఉదయం జరిగిన వేడుకల్లో తూప్రాన్ గీతా స్కూల్ విద్యార్థులు చక్కటి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. తెలంగాణ వీరులను వారి త్యాగాలను స్మరించుకుంటూ సాగే ఈ గీతం అందరిని అలరించింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి గారు చిన్నారులను ప్రశంసిస్తూ మెమెంటో అందజేశారు.

ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ పి. రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు భరత్, డాక్టర్ మౌనిక, రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్తా, ప్రిన్సిపాల్ అరుణ, ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ విద్యార్థులను అభినందించారు.



## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....

**మెదక్ జూన్ 02 (ప్రజా స్వరం)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మెదక్ కలెక్టరేట్ లో మంత్రి వివేక్ వెంకటస్వామి జాతీయ పతాకన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు చిన్న శంకరంపేట అమరవీరుల స్తూపం, మెదక్ కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం, వద్ద మంత్రి వివేక్ వెంకటస్వామి.. కలెక్టర్ ప్రతిమ సింగ్, ఎస్పీ డి వి శ్రీనివాస్ నివాళులు అర్పించి పోలీసుల నుండి మంత్రి వివేక్ వెంకట స్వామి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతాన్ని సామూహికంగా అలాపించారు. 12 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. అమరుల ఆశయాలను ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం మనసా వాచా కర్మణా అంకితమై ముందుకు పోతుందన్నారు.అనంతరం జిల్లాలో అమలు చేస్తున్నా వివిధ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను మంత్రి చదివి వినిపించారు. వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలను మంత్రి కలెక్టర్ ఎస్పీ ఆసక్తిగా తిలకించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్ల ను మంత్రి పరిశీలించారు.





EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999